**నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 166 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 13-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

బండలెన్నొమోయు కండబలుని కంటె
బాధ్యతగను మెలుగువాడె ఘనుడు
శక్తిమంతు కన్న యుక్తిమంతుడె మిన్న
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ


మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ నిషేధం

- హై సెక్యూర్టీ ఏరియాలో ఫోటోలు, వీడియోలు బ్యాన్



న్యూఢిల్లీ
ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై సుప్రీంకోర్టు లో నిషేధం విధించారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఫోటోలు, వీడియోలు తీయడం ఇక చెల్లదు. ఒకవేళ ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. శుక్రవారం కోర్టు సెక్రటరీ జనరల్ ఈ సర్క్యులర్ జారీ చేశారు. ఆ ఆదేశాలు లాయర్లు, ఫిర్యాదుదారులు, ఇంటర్న్‌లు, న్యాయ క్లర్క్‌లు, స్టాఫ్, విజిటర్స్‌కు వర్తించనున్నాయి. కేవలం అధికార ప్రోగ్రామ్‌లకు మాత్రమే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనుమతించనున్నారు.కెమెరాలు, ట్రైపాడ్లు, సెల్ఫీ స్టిక్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా వీడియోలు, రీల్స్ చేయడాన్ని సుప్రీంకోర్టులో బ్యాన్ చేశారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఉన్న లాన్ ఏరియా కూడా నిషేధం ప్రదేశం కిందకు వస్తుంది. మీడియా వ్యక్తులు

-మిగతా 2 లో



### దక్షిణ భారత కుంభమేళాగా
# గోదావరి పుష్కరాలు

| బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ |

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలి
- పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ,సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):
గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ,

-మిగతా 2 లో





# కర్నాటకలో మళ్లీ కులగణన

- సామాజిక అసమానతలు గుర్తించేందుకు సర్వే
- కర్నాటక సీఎం సిద్దరామయ్య స్పష్టీకరణ



బెంగళూరు ,సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని

-మిగతా 2 లో

# కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

- భారీ వర్షాల హెచ్చరిక కారణంగా ఈ నిర్ణయం
- సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో వెల్లడి

హైదరాబాద్,
కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని

-మిగతా 2 లో



### టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ లను కలిసిన ఉప్పు సత్యనారాయణ.

- ఎన్నికల అధికారుల నియామకం పై విజ్ఞప్తి..
- సానుకూలంగా స్పందించిన మారం జగదీశ్వర్...
- తక్షణమే ఎన్నికల అధికారుల ప్రకటన...
- ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ హైదరాబాద్ శాఖ అధ్యక్షులు కె.శ్రీకాంత్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా మెట్టు నాగిరెడ్డి, చిలక నరసింహారెడ్డి
- హర్షం వ్యక్తపరిచిన అసోసియేషన్ నేతలు...

నాంపల్లి,సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఈనెల 13వ తేదీ రెండవ శనివారం కొత్తపేట (హైదరాబాద్) లోని బాబు జగ్జీవన్ రామ్ (బిజెఆర్) భవన్ లో తెలంగాణ ఎస్సీ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ కు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పు సత్యనారాయణ తదితరులు నాంపల్లిలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనిట్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను కలిసి ఎన్నికల అధికారులను నియమించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ సానుకూలంగా స్పందించి ఎన్నికల అధికారులను నియమించారు.

-మిగతా 2 లో



## నేపాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం..

### మొదటి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించిన సుశీల


న్యూఢిల్లీ,
గత నాలుగైదు రోజులుగా అట్టుడికిన నేపాల్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. ఆ దేశ చరిత్రలో తొలి ప్రధాన మంత్రిగా మాజీ జస్టిస్ సుశీల కర్కి బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం తాత్కాలిక ప్రధానిగా ఎంపికైన ఆమె రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. రాత్రి 9:00 గంటల తర్వాత శీతల్ నివాసంలో అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్‌ఆమెతో పదవీ ప్రమాణం చేయించారు.తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కి ఎంపికైన తర్వాత ప్రెసిడెంట్ రామ్‌చంద్ర పౌడెల్ పార్లమెంట్‌ను రద్దు చేశారు.

-మిగతా 2 లో

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్
# ప్రమాణం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ కూడ



న్యూఢిల్లీ,
భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు,

-మిగతా 2 లో



## ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

- రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్

హైదరాబాద్,
బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు-న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు.

-మిగతా 2 లో

# పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

### ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్



- యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

2 లో

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, ,సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన

-మిగతా 2 లో

# సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ నిషేధం

(మొదటి తరువాయి)

కూడా తమ ఇంటర్వ్యూలు, లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లు.. నిర్దేశిత లో సెక్యూర్టీ జోన్ నుంచి చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా రిపోర్టర్ ఆ నియయావళి ఉల్లంఘిస్తే, అతనికి హై సెక్యూర్టీ జోన్‌లో నెల రోజుల పాటు నిషేధం విధించనున్నారు. ఆదేశాలు ఉల్లంఘించే అడ్వకేట్లు, ఇంటర్న్‌లు, న్యాయ సిబ్బందిని సంబంధిత బార్ అసోసియేషన్లకు ఫిర్యాదు చేస్తారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఎవరు ఫోటోలు, వీడియోలు తీసినా వారిని అడ్డుకునే అధికారం సెక్యూర్టీ సిబ్బందికి ఉంటుంది.

# కర్నాటకలో మళ్లీ కులగణన

(మొదటి తరువాయి)

ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్లు- ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇటీవల కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది.

# కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

(మొదటి తరువాయి)

సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహాక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

# నేపాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం..

(మొదటి తరువాయి)



దాంతో, తాత్కాలిక ప్రభుత్వం కొలువుదీరేందుకు మార్గం సుగమం అయింది. రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షుడు పౌడెల్ కర్కితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొద్దిమంది మంత్రివర్గంతో ప్రధాని క్యాబినెట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది మార్చిలో నేపాల్ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. అప్పటివరకూ సుశీల నేతృత్వంలోని ప్రభుత్వం కొనసాగనుంది.దేశంలో నెలకొన్న అవినీతి పాలన, నాయకుల బంధుప్రీతికి తోడూ సోషల్ మీడియాపై నిషేధం విధించడంపై నేపాల్ యువతరం భగ్గుమంది. ప్రధాని కేపీ ఓలీ సర్కార్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 8న శాంతియుతంగా ఆందోళనలకు దిగారు జెన్ జెడ్. అయితే.. పోలీసులు వీళ్లను అణచివేసేందుకు కాల్పులు జరపగా 19 మరణించారు. దాంతో.. ఆగ్రహించిన యువత నిరసనలను హింసాత్మకంగా మార్చాయి. నేపాల్ పార్లమెంట్, సుప్రీంకోర్టుతో పాటు అధ్యక్ష భవనాన్ని ముట్టించిన ఆందోళనకారులు వాటన్నింటికీ నిప్పు పెట్టారు. దాంతో.. సైన్యం ఆదేశాలమేరకే ప్రధాని పదవికి కేపీ ఓలీ రాజీనామా చేశారు. నేపాల్ వ్యాప్తంగా చెలరేగిన ఈ అల్లర్లలో మృతుల సంఖ్య 51కి చేరింది.

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

(మొదటి తరువాయి)



జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

(మొదటి తరువాయి)



సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ లను కలిసిన ఉప్పు సత్యనారాయణ...

(మొదటి తరువాయి)



ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా టీఎన్జీవో హైదరాబాద్ సిటీ శాఖ అధ్యక్షులు కె.శ్రీకాంత్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా మెట్టు నాగిరెడ్డి, చిలుక నరసింహారెడ్డి లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల అధికారులను నియమించిన టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ కు మరియు ప్రధాన కార్యదర్శి ముజీబ్, రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ సిటీ శాఖ ప్రెసిడెంట్ కె.శ్రీకాంత్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకట్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సుమన్, మార్కెటింగ్ అధ్యక్షులు, టిఎన్జీవో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ ఫోరం అధ్యక్షులు బలరాం, అగ్రికల్చర్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీహరి, ఏఈఓస్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ట్రెజరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్, యాదాద్రి జిల్లా కార్యదర్శి ఖదీర్ తదితరులు యూనియన్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

**ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్**
**యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు**
**హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ**



**హైదరాబాద్,**

బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.


# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

(మొదటి తరువాయి)

హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

(మొదటి తరువాయి)



ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

## 2025 సెప్టెంబర్ 13, శనివారం




**మాసం - పక్షం**
భాద్రపద మాసం, కృష్ణ పక్షం

**తిథి**
శష్ఠి: సెప్టెంబర్ 12 ఉదయం 9:58
సెప్టెంబర్ 13 ఉదయం 7:23
సప్తమి: సెప్టెంబర్ 13 ఉదయం 7:23
సెప్టెంబర్ 14 ఉదయం 5:04

**నక్షత్రం**
కృతిక: సెప్టెంబర్ 12 మధ్యాహ్నం 11:58
సెప్టెంబర్ 13 ఉదయం 10:11
రోహిణి: సెప్టెంబర్ 13 ఉదయం 10:11
సెప్టెంబర్ 14 సాయంత్రం 8:41

**శుభ సమయాలు**
అమృతకాలం: ఉదయం 7:58 -9:26
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47- 12:36

**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:09 - 10:40
యమగండం: మధ్యాహ్నం 1:43 - 3:14
వర్జ్యం: రాత్రి 1:11-2:41

# యూరియా సరఫరాలో అవకతవకలు నివారించాలి

### దామరచర్ల రైతు వేదిక వద్ద సీపీఐ నిరసన





**దామరచర్ల, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతులకు ప్రభుత్వ రేటుకే యూరియాను సరఫరా చేయాలని, టోకెన్ విధానంలో అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున మండల కేంద్రానికి వచ్చిన నాలుగు లోడ్ల యూరియాను రైతులకు సముచితంగా పంపిణీ చేయాలని కోరుతూ రైతు వేదిక వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన, కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరాలో మొండి వైఖరి అవలంబిస్తోందని, బీజేపీ పాలిత రాష్ట్రాలకు ప్రాధాన్యత, ఇతర రాష్ట్రాలకు నిర్లక్ష్యం చూపడం సమంజసం కాదని విమర్శించారు. "రైతుల యూరియా కష్టాలు ఎప్పటికైనా తీరాలి. కేంద్రం పునరాలోచన చేసి యుద్ధ ప్రాతిపదికన తెలంగాణకు అవసరమైనంత యూరియాను సరఫరా చేయాలి" అని ఆయన పేర్కొన్నారు. యూరియా వస్తుందన్న సమాచారంతో అర్ధరాత్రి నుంచే రైతులు బారులు తీరడం, గంటల తరబడి క్యూలో నిలబడడం, ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున మాత్రమే ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకోకపోతే, గ్రామాల రైతులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జమ్మల కోటయ్య, లక్ష్మయ్య, జానకి రాములు, సైదా నాయక్, వినయ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతతో రైతుల పడిగాపులు

### ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమమే మార్గమని హెచ్చరిక



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం రైతులు ఉదయం నుంచే లైన్లలో నిలబడుతూ, గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత సమస్య అనేక గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తోందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రైతుల కోసం గొప్పలు చెప్పే ప్రభుత్వం, వారి అసలైన అవసరాలను పట్టించుకోకుండా, దీనస్థితిలో వదిలేసిందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, యూరియా సరఫరా పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**వంగూరు, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారి జన్మదిన వేడుకలు వంగూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వంగూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి మల్లేష్, రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్మదా జనార్ధన్, ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్ ముదిరాజ్, మండల నాయకులు గాఫూర్, రఫీ, జంగయ్య, దశరథం, అంతరం రమేష్, మల్లేష్ గౌడ్, మలేష్, ఖాయమ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండల అభివృద్ధికి శంకుస్థాపనల వర్షం

### వివిధ పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అక్కన్నపేట మండలంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. బోడిగపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి సంజీవయ్య కాలనీ వరకు 1.4 కోట్లతో సీసీ రోడ్డుకు, మల్లంపల్లి - తాళ్ళతండా మధ్య 2.4 కోట్లతో బీటీ రోడ్డుకు, మల్లంపల్లి –చౌటపల్లి మధ్య బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి లేక వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు నిర్మాణం ప్రారంభమవడంతో సంతోషంగా ఉందని స్థానిక మహిళలు తెలిపారు. బోడిగపల్లి, మంచినీళ్ల బండ గ్రామాల్లో 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. యాటకర్లపల్లి –మంచినీళ్ల బండ మధ్య ?1.72 కోట్లతో పీఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అక్కన్నపేట మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని మంత్రి తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన కాలువల భూసేకరణ, పేమెంట్లు జరుగుతున్నాయని, అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ తరపున 10 కోట్లతో రోడ్ల నిర్మాణం, గ్రామాల కనెక్టివిటీ, తాగునీటి సమస్యల పరిష్కారం, పంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణం కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. గత పదేళ్లలో ఒక్క ఇల్లు రాకపోయినా, ఇప్పుడు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లాలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం: కలెక్టర్ పమేలా




**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్, ఎక్సైజ్, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్‌లో జరిగిన నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో డ్రగ్స్ అమ్మకాలను అరికట్టేందుకు ముమ్మర తనిఖీలు, విద్యా సంస్థల్లో మద్యపానం, ధూమపానం పై అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్స్ డిడక్షన్ కిట్లు తెప్పించామని, అవసరమైతే మరిన్ని కొనుగోలు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిలిచిపోయి కాలనీవాసులు ఇబ్బందులు

### వంగూరు మండల కేంద్రంలో మోరీల సమస్యపై ప్రజల ఆవేదన



**వంగూరు, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వంగూరు మండల కేంద్రంలోని కాలనీలో వర్షపు నీరు మోరిల్లో నిలిచిపోయి, ఎటు వెళ్లడానికి వీలులేక పెద్ద మోరిలా మారిపోయింది. మోరీలలో నిలిచిన నీటి వల్ల దోమలు పెరిగి, జారిపడే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటుందని, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. వెంటనే సంబంధిత శాఖలు స్పందించి మోరీల శుభ్రత, నీటి ప్రవాహానికి మార్గం కల్పించాలని, కాలనీలోని ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ సేవలు, ఆరోగ్య కేంద్రాల వినియోగం అవసరం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపు



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నిపుణులు రూపొందించిన సిలబస్ ఆధారంగా శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా బోధన అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రామడుగు మండలం వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం వంటి అంశాలపై శుక్రవారం సభల ద్వారా అవగాహన కలుగుతోందని, మహిళలు తమ పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే స్థాయికి చేరుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సృజనాత్మకతతో తయారు చేసిన ఆట వస్తువుల ద్వారా చిన్నారులకు క్రమశిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నూతన కార్యక్రమాల ప్రభావంతో ప్రైవేట్ పాఠశాలల నుండి సైతం ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు పెరిగాయని, జిల్లాలో సుమారు ఎనిమిది వేల మంది విద్యార్థులు చేరారని వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ, షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు, ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని, నెల నెల మందులు వాడే వారు ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తామని తెలిపారు. ప్రతి మహిళ "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించిన కలెక్టర్, అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ప్రీస్కూల్ మేళా ఆకట్టుకుందని, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, సిడిపిఓ నర్సింగారాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బార్ అసోసియేషన్ వార్షికోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

### న్యాయవాదులకు శుభాకాంక్షలు, కోర్టు అభివృద్ధికి హామీ




**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుస్నాబాద్ బార్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయపరమైన సలహాలు, సూచనలు అందిస్తూ సామాజిక సేవలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గుర్తించేందుకు ఆర్డీవోతో కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు. లా డిపార్ట్మెంట్ నుండి నాలుగు కోర్టులకు సంబంధించి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్థల సేకరణ పూర్తయిన తర్వాత భవన నిర్మాణ బాధ్యతను స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. అడ్వకేట్ జనరల్‌తో చర్చించి సబ్ కోర్టు ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని, భూసేకరణలో రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలిపారు. మహా సముద్రం గండి వద్ద టూరిజం ప్రాజెక్టు, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, భీమదేవరపల్లి నవోదయ స్కూల్, బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్, పీజీ మెడికల్ కాలేజీ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు హుస్నాబాద్‌కు వస్తున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టుపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంక రవిశంకర్ ఘాటు వ్యాఖ్యలు

-"కాళేశ్వరం వల్లే సాగు, తాగునీటి కల్పన సాధ్యమైంది"



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం తమ హయాంలోనే ప్రారంభమైందని, కానీ దానికి పూర్తి సార్థకత తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంక రవిశంకర్ స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "2004 నుండి 2014 వరకు అధికారంలో ఉండి ప్రాజెక్టును పండ పెట్టింది మేమే" అని చెప్పడం దిక్కుమాలిన అబద్ధమని మండిపడ్డారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి ?3,177 కోట్లు ఖర్చు పెట్టినా, తెలంగాణ ఏర్పడే నాటికి వినియోగంలోకి రాలేదని, భూసేకరణ, పునరావాస సమస్యలు పరిష్కరించకపోవడం వల్లే అది సాధ్యపడలేదని తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ?2,052.73 కోట్లు వెచ్చించి బరాజ్‌ను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు న్యాయం చేసి, ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చిందని వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్‌కు నీళ్లు ఎత్తి పోశామని, 557 మీటర్ల ఎత్తుకు నీటిని తరలించడం సాధ్యమైనదే కాళేశ్వరం వల్లేనని పేర్కొన్నారు. "గండిపేట వద్ద కొబ్బరి కాయ కొట్టి మూసీకి తరలిస్తానంటున్న నీళ్లు గోదావరి నీళ్లే కాదా?" అంటూ ప్రస్తుత ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాణహిత, గోదావరి జలాలను మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి వరకు తరలించి, అక్కడి నుండి మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు సాగునీరు, తాగునీరు అందించగలిగామని తెలిపారు. "బహుళార్థక సాధక ప్రాజెక్టుగా ఎల్లంపల్లి కీలకంగా మారింది అంటే అది ఖచ్చితంగా బీఆర్ఎస్ చేసిన కృషే" అని అన్నారు.ప్రాజెక్టులపై అవగాహన లేకుండా మాట్లాడటం, పదవుల కోసం పసలేని ఆరోపణలు చేయడం సరైంది కాదని, ప్రజల అవసరాలే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.



## ముస్తాబాద్‌లో మోదీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ

పదో తరగతి విద్యార్థులకు 85 సైకిళ్లు అందజేత



**ముస్తాబాద్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మోదీ గిఫ్ట్‌గా 85 సైకిళ్లు పంపిణీ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20,000 సైకిళ్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా, ప్రత్యేక తరగతులకు సకాలంలో హాజరయ్యేలా సైకిళ్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓ రాజి రెడ్డి, ఎస్ఐ గణేష్, మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గోపి, మహేశ్వరి, బీజేపీ సీనియర్ నాయకులు మీసా శంకర్, వంతడుపుల సుధాకర్, సందేవేని రాజు, పప్పుల శ్రీకాంత్, కోలా కృష్ణ, చిగురు వెంకన్న, రమేష్, మహేందర్, మహిళా నాయకురాలు పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం-పలుగుల రహదారికి 22 కోట్ల నిధులు

జిల్లా పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు



**మహదేవ్‌పూర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం -పలుగుల మధ్య 7 కిలోమీటర్ల డబుల్ రోడ్డుకు 22 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రోడ్డు భవనాల శాఖ ద్వారా నిధులు విడుదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. పలుగుల, కుంట్లం, మద్దులపల్లి, కాళేశ్వరం గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహాముత్తారం మండలంలో 2.30 కోట్లతో కెజిబివి జూనియర్ కళాశాల ప్రారంభించారు. 70 లక్షలతో రహదారులు, 72 లక్షలతో అంగన్వాడి భవనాలు, 1.40 కోట్లతో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు.విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం, పదోన్నతులు, నాణ్యమైన భోజనం, ఇంగ్లీష్ మాధ్యమ విద్యకు ప్రోత్సాహం కల్పిస్తోందని మంత్రి తెలిపారు. టి ఫైబర్ ద్వారా కెజిబివిలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, అయిత ప్రకాష్ రెడ్డి, దండు రమేష్, కోట రాజాబాపు, మయాంక్ సింగ్, విజయలక్ష్మి, తిర్మల సమ్మయ్య, రాజేందర్, పుష్పవతి, శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాల పైన అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి రజని



**వనపర్తి,సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజని అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాలపై నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు NALSA 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తకోట భవనంలో జిల్లాలోని వివిధ మండలాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. మరియు ఉపాధ్యాయులకు పోష్ యాక్ట్ గురించి వివరించారు. అదేవిధంగా కొత్తకోటలోని భవితా సెంటర్ ను సందర్శించి దివ్యాంగ పిల్లలను పలకరిస్తూ పిల్లల యొక్క సామర్థ్యాల గురించి వారి ఆరోగ్య సంబంధిత విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానంద, పార లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఆకట్టుకుంది

-సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో రాణించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత మేడి నగేష్ సహకారంతో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందుతున్న సౌకర్యాలను, సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలు సాధించి, భవిష్యత్తులో సొంత కాళ్లపై నిలబడాలని, పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దాత మేడి నగేష్‌ను కలెక్టర్ అభినందించారు. పాఠశాలలకు పంపిణీ చేసిన గోడ గడియారాల్లో సూచించిన 12 అంశాలను విద్యార్థులు ప్రదర్శించగా, అది అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం

**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 40 బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రూ.33,33,000/- సీఎం సహాయక నిధి చెక్కులను పంపిణి చేశారు. పట్టణంలోని స్వగృహంలో శుక్రవారం బాదిత కుటుంబాలకు సీఎం నారా చంద్రబాబునాయుడు మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను కోరుకునేది ఒక్క కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈసందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష, మండల టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, సిద్ధి సత్యం, చెన్నా రెడ్డి గారి జనార్దన్ రెడ్డి, చింతకుంట జాఫర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## గంభీరావుపేటలో మోదీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ



**గంభీరావుపేట, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు మోదీ గిఫ్ట్‌గా 30 సైకిళ్లు పంపిణీ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని సి.ఎస్.ఆర్. నిధుల ద్వారా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20,000 సైకిళ్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, మండల విద్యాధికారి గంగారం, హెచ్ఎం సమ్మయ్య, పార్టీ నాయకులు కోడె రమేష్, గంట అశోక్, సౌల్ల క్రాంతి కుమార్, విగ్నేష్, మలేష్ యాదవ్, డాక్టర్ సత్యనారాయణ, రాజి రెడ్డి, నాగరాజు, ఎలేందర్, వంతడుపుల సుధాకర్, సందేవేని రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్

అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్



**హుజురాబాద్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల ఐక్యత, సంఘ ప్రతిష్ట కోసం నిరంతరంగా కృషి చేయాలని, రాజకీయాలకు అతీతంగా అధికారాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆకుల రాజయ్య పటేల్‌ను రాష్ట్ర కార్యదర్శిగా అధికారికంగా ప్రకటించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజురాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథని న్యాయస్థానంలో జాతీయ లోక్ అదాలత్

కక్షిదారులు పాల్గొని రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకోవాలి

**మంథని, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మంథని న్యాయస్థానం ఆవరణలో ఈరోజు ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మతి సునితా కుంచాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ వి. భవాని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుదా రాణి, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొంటున్నారు. కక్షిదారులు పాల్గొని రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ విజ్ఞప్తి చేసింది.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం

-సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి



**కల్వకుర్తి, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మాజీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి గారి ప్రథమ వర్ధంతి జరిపారు. ఏచూరి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ ఏచూరి 2 దపాలు రాజ్యసభ సభ్యునిగా , ఉత్తమ పార్లమెంటేరియన్ గా కొనసాగారని ఉన్నత కుటుంబాల్లో పుట్టి ఆర్థిక అసమానతలు వర్గాలు లేని సమాజం కావాలంటే ఈ దేశంలో దోపిడీ లేని సమాజం రావాలన్నా, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య వైశ్యామ్యాలు పోవాలంటే మార్క్సిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మి విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ లో మొదలు కొని ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎన్నిక తో చనిపోయే వరకు సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని అన్నారు.

ఆయన అనేక దేశాలు తిరిగి వామపక్ష ఉద్యమం విస్తరణ కోసం అనేక ఉపన్యాసాలు చేశారన్నారు.శ్రీలంకలో ఆయన శిష్యుడు దేశ అధ్యక్షునిగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు జిల్లా నాయకులు పరుశురాములు మండల నాయకులు బాలయ్య, చంద్రయ్య, వెంకటయ్య, శ్రీనివాసులు, జగన్, మల్లేష్ ,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు

-చైనా నుంచి దిగుమతులు లేకనే సమస్య
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**మానకొండూర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** యూరియా కొరతకు ప్రధాన కారణం చైనా దేశం నుంచి దిగుమతులు నిలిపివేయడమేనని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు ?11,70,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూరియా కొరత తెలంగాణకే కాదు, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం యూరియా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. రైతులు అపోహలకు లోనుకాకుండా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన సూచించారు. బీఆర్ఎస్ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం ప్రజలు ఎదురు చూడాల్సి వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పంపిణీని వేగవంతం చేసిందని చెప్పారు. ఇప్పటి వరకు 19 విడతల్లో మానకొండూర్ నియోజకవర్గంలో చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, ఆర్ మల్లికార్జున్, రావుల నర్సయ్య, గూడెల్లి శ్రీకాంత్, మహేందర్, కుమార్, చెట్టి రాజు, బి.రాజు, సంపత్ రెడ్డి శరత్, పి.సంతోష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**

ఇటీవల మరణించిన కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. బెజ్జంకి మండలం గుండారంలోని ఎలకంటి మల్లారెడ్డి, గన్నేరువరం మండలం ఖాసింపేట గ్రామంలోని బద్దం తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బొడ్డు సునీల్ తండ్రి బొడ్డు చంద్రమోహన్ (రిటైర్డ్ ఎం.ఈ.వో), బుర్ర పద్మ కుటుంబాలను కలిసి ఓదార్చారు.

# ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవి

-ఆమనగల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**ఆమనగల్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** "సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం" అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 30 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ విద్యార్థుల ఉన్నతికి మరింత కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయుల సేవలు సమాజానికి వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండు, లైన్స్ క్లబ్ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి, జోన్ చైర్మన్ లింగయ్య, క్లబ్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలకృష్ణ, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా చైర్మన్ యాదయ్య, ప్రోగ్రాం చైర్మన్ సుధీర్ రెడ్డి, చంద్రశేఖర్, రమేష్, క్లబ్ సభ్యులు కొండల్ రెడ్డి, పాండురెడ్డి, మధు, సత్యం, మధుసూదన్ రెడ్డి, పీఆర్వో భాష, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఆమనగల్లు మండలం నుంచి హైమావతి, చందర్, నరేష్, పుష్పాంజలి, కడ్తాల్ మండలం నుంచి కౌసల్య, రాజు, విష్ణు, జైసన్, తలకొండపల్లి మండలం నుంచి మీనా కుమారి, స్వాతి, లక్ష్మణ్, మణిపాల్, పాండు, మాడుగుల మండలం నుంచి ప్రభాకర్ రెడ్డి, కళ, శ్రీనివాసులు, వైకుత్తన్, కల్వకుర్తి మండలం నుంచి మోహన్, శివకుమార్, రాజేశ్వరి, వజ్రలింగం, అనంతరావు, వెల్దండ మండలం నుంచి రాజశేఖర్, విష్ణువర్ధన్, లచ్చిరాం, అంజయ్య తదితరులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సన్మానం పొందారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి శంకుస్థాపనతో శ్రీకారం

పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నేతృత్వంలో
రూ.4.79 కోట్ల పనులకు ప్రారంభం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని PJR నగర్, శంశిగూడ, నవోదయ కాలనీల్లో రూ.4 కోట్ల 79 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సీసీ రోడ్లు, వరద నీటి కాల్వ నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి అభివృద్ధే తన ధ్యేయమని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి, కాలనీల వాసులకు ఉపశమనం కలిగించేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతుందని, వివాహాలు, సమావేశాలు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు ఇది అనుకూలంగా ఉంటుందని వివరించారు.చిల్డ్రన్ పార్క్ నిర్మాణం ద్వారా పిల్లలకు ఆటస్థలం, వృద్ధులకు విశ్రాంతి స్థలం, వాకింగ్‌కు అనువైన వాతావరణం కల్పించనున్నామని చెప్పారు. పార్క్ చుట్టూ ప్రహరీ గోడ, ప్లే ఐటమ్స్ ఏర్పాటు చేస్తామని, మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అని పిలుపునిచ్చారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1650 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేసిన గాంధీ, మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టి, జాప్యం లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన రవాణా సౌకర్యం కల్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. పీజేఆర్ నగర్‌లో రూ.3.18 కోట్లతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్, ప్రహరీ గోడ నిర్మాణం, శంశిగూడలో రూ.32 లక్షలతో వరద నీటి కాల్వ, నవోదయ కాలనీలో రూ.1.29 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరంతో అచ్చంపేట పట్టణంలో ఉత్సాహం



**అచ్చంపేట, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ ఆఫీసులో సీబీఎం ట్రస్ట్ చైర్‌పర్సన్ అనురాధ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ "నల్లమల్ల ముద్దుబిడ్డ వంశీకృష్ణ ప్రజల మధ్య ఉండే నాయకుడు. రక్తదానం మహాదానం. ఇది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి ప్రాణం పోసే దానం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ, సీబీఎం ట్రస్ట్ చైర్మన్ అనురాధ, ఓబీసీ చైర్మన్ వంగ గిరివర్ధన్ గౌడ్, మాజీ ఎంపీపీ రామనాథం, అంతటి మల్లేష్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్, మాధవరెడ్డి, కొండూరు శేఖర్, పాతుకుల శ్రీశైలం, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ఎస్వో ఆధ్వర్యంలో చంద్రాయన్‌గుట్ట మండల కమిటీ ఏర్పాటు




**చంద్రాయన్‌గుట్ట, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ సోషల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్వో) ఆధ్వర్యంలో చంద్రాయన్‌గుట్ట మండల కమిటీని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ఎస్వో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మీసాల లక్ష్మీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం అనేకమంది ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, విద్యార్థులు చదువుతో పాటు ఉద్యమ స్ఫూర్తిని అలవర్చుకోవాలని, సమాజంలో మార్పు తీసుకురావాలంటే యువత ముందుండాలని పిలుపునిచ్చారు.నూతనంగా ఏర్పడిన మండల కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీఎస్ఎస్వో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొని, నూతన కమిటీకి మద్దతు ప్రకటించారు. కమిటీ సభ్యులుగా సాయికుమార్ అధ్యక్షుడిగా, సంతోష్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శులుగా రవి, దేవదాస్, తారాచంద్ నియమితులయ్యారు. సోషల్ మీడియా విభాగానికి గోపాల్, సురేష్, దినేష్, మణికంఠలను ఇన్‌చార్జ్‌లుగా నియమించారు.

# మోడల్ గ్రేవ్ యార్డ్‌గా భగత్ సింగ్ నగర్ వైకుంఠధామ అభివృద్ధి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ హామీ



**చింతల్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** "భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని మోడల్ గ్రేవ్ యార్డ్‌గా తీర్చిదిద్దుతాం" అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు హామీ ఇచ్చారు. 128-చింతల్ డివిజన్‌కు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి స్మశాన వాటిక అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. వాటిక అభివృద్ధిలో భాగంగా చెట్ల పొదల తొలగింపు, నీటి సౌకర్యం, స్నానాల గదులు, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్‌మెన్ గది, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి మౌలిక వసతుల కల్పనపై వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు వైకుంఠధామాలకు ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, భగత్ సింగ్ నగర్ స్మశాన వాటికను కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి సమీప కాలనీల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేగ కృష్ణమూర్తి, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో కాంగ్రెస్ కార్యకర్త కనకయ్యా మృతి

-పరామర్శించిన తూంకుంట నర్సారెడ్డి



**కొండపాక, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని రవీంద్ర నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, మాజీ వార్డు మెంబర్ నాలిగం కనకయ్యా శుక్రవారం ఉదయం కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వెంటనే వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పిన నర్సారెడ్డి, కనకయ్యా సేవలను గుర్తుచేసుకుంటూ ఆయన పార్టీకి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఈ విషాద సమయంలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. విషాదంలో మునిగిన రవీంద్ర నగర్‌లో పలువురు స్థానికులు, పార్టీ కార్యకర్తలు కనకయ్యా మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

# బీసీల చైతన్య స్ఫూర్తిని చాటి చెప్పాలి



**ఎలిగేడు, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీల చైతన్య స్ఫూర్తిని చాటేందుకు ఈనెల 14న కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జరిగే సదస్సు కు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, కార్మిక, కర్షక, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, బీసీ సంఘం నాయకులు గుడుగుల మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు బీసీ సమాజానికి జరుగుతున్న అన్యాయాలను లెక్కలతో, ఆధారాలతో సహా సభ్య సమాజానికి తెలియ పరచుటకు, బీసీ సమాజానికి బీసీ భావజాల వ్యాప్తికి దిశా నిర్దేశం చేసేందుకు ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ చైర్మన్
రిటైర్డ్ ఐఏఎస్ టీ.చిరంజీవులు ఈ సదస్సుకు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. కావున ఈ సదస్సును విజయవంతం చేయాలని మహేందర్ బీసీ సంఘాలను కోరారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యులు ముత్కల మల్లేశం, అజయ్ ఉన్నారు.

# రైతుకు నష్టం జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత



**ఎలిగేడు, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సరైన సమయంలో యూరియా అందక రైతుకు పంట నష్టం జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు తానిపర్తి మోహన్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. 6 గ్యారంటీల పేరుతో అధికారం కోసం ప్రజలను రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. రెండు రోజుల్లో యూరియా రైతులకు సరిపడా అందించకుంటే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను రైతులను పక్కదోవ పట్టించేందుకే కాలేశ్వరం ప్రాజెక్టును తెరపైకి చేస్తున్నారని ఓటమి భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు. ఎప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించిన ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య రాజా, చీకటి సంతోష్ శాంతి రెడ్డి భూసార రమేష్ కోమల్ రెడ్డి బాపయ్య పెద్ది సమ్మయ్య న్యాతరి పోచాలు రాజేశం బాసంపల్లి వినోద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**తిరుమలగిరి, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించాలన్న డిమాండ్‌తో తిరుమలగిరిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులు బండి యాదగిరి, పోరెల్ల దాస్ స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విమోచన కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ సి.అంజిరెడ్డి, కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, సభ్యులు పాతూరి కరుణ, గోలి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీలత పాల్గొన్నారు. కార్యక్రమానికి కడియం రామచందరయ్య అధ్యక్షత వహించగా, మన్మధ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, “నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న దోపిడీ, అణచివేత, ఖాసీం రజ్వి అమానుష పీడనను చరిత్ర ఎప్పటికీ మరచిపోదు. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణకు లభించిన స్వేచ్ఛ” అని పేర్కొన్నారు.కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, “విమోచన దినోత్సవం విషయంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది. కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి కూడా గౌరవం ఇవ్వకుండా ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఇది ప్రజల మనోభావాలకు అవమానం” అని విమర్శించారు.ఇతర నాయకులు మాట్లాడుతూ, “బండి యాదగిరి, పోరెల్ల దాస్ వంటి అమరుల త్యాగం వలననే మనకు స్వేచ్ఛ లభించింది. అలాంటి త్యాగాల పట్ల యువత తరాలు స్ఫూర్తి పొందాలి” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు






**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారి శ్రీ వెంకటరమణ, ఎంఈఓ శ్రీ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్రీ వెంకటరమణ మాట్లాడుతూ“గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం మెరుగ్గా రావడం హర్షణీయ విషయం. అధ్యాపకుల కృషి ప్రశంసనీయమైనది. విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావాలి. తల్లిదండ్రులకు గౌరవాన్ని, సమాజానికి సేవను అందించగలిగే స్థాయికి ఎదగాలి” అని సూచించారు. అనంతరం ఇటీవలే నియమితులైన కొత్త జూనియర్ లెక్చరర్లను కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి జి. రాణి మాట్లాడుతూ “స్వాగతోత్సవాలు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయి. విద్యార్థులు చదువులో రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి” అని ఆకాంక్షించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ జూనియర్లకు స్వాగతం పలుకుతూ ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# వెంగళదాస్ కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుర్ర వీరస్వామి గౌడ్



**ఎలిగేడు, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు వెంగళదాస్ కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి పలువురు నాయకులు, సంఘ సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం హైకోర్టు న్యాయవాది, ఎలిగేడు మండల మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ కనకయ్య కుటుంబాన్ని సందర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, కనకయ్య సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన వెంట పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఐట్ల శ్రీనివాస్, సతీష్ బాబు, పురుషోత్తం, అజయ్ తదితరులు పాల్గొన్నారు. కనకయ్య మృతి పద్మశాలి సంఘానికి తీరని లోటుగా పేర్కొంటూ, ఆయన సేవలు చిరస్మరణీయమని నాయకులు అభిప్రాయపడ్డారు.

# తూప్రాన్‌లో మోర్ సూపర్ మార్కెట్‌కు జరిమానా




**తూప్రాన్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని మోర్ సూపర్ మార్కెట్ యాజమాన్యంపై పురపాలక సంఘం చర్యలు తీసుకుంది. మార్కెట్ ముందు ఉన్న చెట్టు కొమ్మలను మున్సిపాలిటీ అనుమతి లేకుండా నరికినందుకు పురపాలక సంఘ కమిషనర్ శ్రీ గణేష్ రెడ్డి రూ.5000 జరిమానా విధించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. నగర శుభ్రత, హరిత వాతావరణం కోసం మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తుందని, అనుమతి లేకుండా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రైతులకు యూరియా పంపిణీ

నానో యూరియాపై అవగాహన



**ఎలిగేడు, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమాపతి మాట్లాడుతూమండల పరిధిలో మొత్తం 720 యూరియా బస్తాలను రైతులకు అందించామని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వర్షాలు కొనసాగుతున్నందున యూరియా చల్లడం వల్ల ఆశించిన ఫలితం ఉండదని ఆయన సూచించారు. గత సంవత్సరం ఖరీఫ్ పంటకు 1269 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు పేర్కొంటూ, ఈ సంవత్సరం 1439 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందని వివరించారు. అంటే గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 170 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే, యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ప్లస్‌ను ఇతర పురుగుమందులతో కలిపి పిచికారి చేస్తే 6 శాతం అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు నానో యూరియా ప్లస్‌ను వినియోగించి మెరుగైన ఫలితాలు పొందాలని ఆయన సూచించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీ విద్యార్థులు ఎంపిక

**మంత్రాలయం (కర్నూలు) సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర స్థాయి క్రీడల్లో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై ప్రభంజనం సృష్టించినట్లు ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విఠోభరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ కర్నూల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సెపక్తక్రా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమ చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. అండర్ -14 సెపక్తక్రా విభ భాగంలో రమేష్, విజరు లు, అండర్ -14 అమ్మాయిల విభాగంలో తనుశ్రీ, అంజలి, అండర్ 17 సెపక్తక్రా విభాగంలో రామనాయుడు, అండర్ 17 సెపక్తక్రా అమ విభాగంలో పద్మశ్రీ, అఖిల, అండర్ 19 విభాగంలో రాధమ్మ, రుబికలు ఎంపిక అయినట్లు తెలిపారు. 11వ తేదీన ఎమ్మిగనూర్ జూనియర్ కళాశాల మైదానంలో అండర్ 19 స్కూల్ ఫుట్బాల్ విభాగంలో నూ ముస్కాన్, లలిత, ధనశ్రీ, రూబిక లు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వీరేష్ రావు, గోపాల్, ప్రసన్న కుమారి, ఉమా, బసవరాజు, రామదాసు, పాల్గొన్నారు.

# డిండి మోడల్ స్కూల్ లో విద్యార్థుల ఎన్నికల ఉత్సాహం





**దేవరకొండ సెప్టెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్గొండ జిల్లా డిండి మండలం స్థానిక పిఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో హెడ్ బాయ్, ఎడ్ గర్ల్ ఎన్నికలు శుక్రవారం ఉత్సాహభరితంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డి .నారాయణ రెడ్డి నేతృత్వంలో విద్యార్థులు నామినేషన్ దాఖలు చేసి పోటీలో పాల్గొన్నారు. బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో విద్యార్థులే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులుగా వ్యవహరించడం విశేషము. ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరిగాయని,ఈ ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇది మంచి వేదిక అని ప్రశంసించారు, ఓట హక్కు వినియోగాన్ని, ఓటర్లుగా నమోదు కావడానికి 18 సంవత్సరాలు నిండిన స్త్రీ పురుష భేదం లేకుండా అందరూ అర్హులేనని, చాలామంది విద్యార్హతలు కలిగిన వారు నేటి సమాజంలో ఓటును వినియోగించుకుంటలేరని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఓటు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలలో పాఠశాల స్థాయికి అబ్బాయిల నుండి ఎండి ముజాంబీర్, హరీష్, అమ్మాయిల విభాగంలో జి లిహారిక,పారియా,అత్యధిక ఓట్లతో గెలుపొందారు. ఇంటర్ స్థాయిలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి జె.శ్రీనివాస్, అమ్మాయిల విభాగం పి భవాని, అత్యధిక ఓట్లతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంసుందర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు,చింత బిచ్చయ్య, రమ, శ్రీలత, సుశీల, కోదండ రామారావు, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, సోమయ్య, బాలకృష్ణ, కృష్ణ, రాజు, రమేష్, శ్రీను, శ్రీలత , జ్యోతి, రుంషా, విజయ్, సందీప్, ధనలక్ష్మి, పిడి రవి, యాదగిరి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులే

-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటతో బిజెపి కి ఎంత మాత్రం సంబంధం లేదు.
-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి



**దేవరకొండ సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఉద్యమ కారులు,అమరులు కృష్ణ శర్మ, ఎలిమినేటి పెద్దయ్య, చింతకుంట్ల వెంకటయ్య, స్మారక స్థూపాల వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర సాయుధ పోరాటానికి రావినారాయణ రెడ్డి మద్దుమ్ మొయినొద్దీన్, దొడ్డి కొమురయ్య ల నాయకత్వంలో సాగిన ఈ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,దున్నే వాడికి భూమి కావాలని జాకీర్దారులు జమీందారులకు వ్యతిరేకంగా ప్రజల్ని విముక్తి చేయడం జరిగిందనీ అన్నారు. సాయిధ పోరాటానికి అనువంత సంబంధంలేని బిజెపిబిఆర్ఎస్ఎస్ ఈరోజు తెలంగాణ సాయుధ పోరాటాన్ని కూడా వారి చరిత్రగా మలుచుకోవడంలో ఇంతకంటే నీతిమాలిన రాజకీయాలు ఈ దేశంలో లేవని అన్నారు. స్వాతంత్రోద్యమంలో వీరికి సంబంధం లేదు కానీ దేశభక్తులుగా చలామణి అవుతూ రాజ్యాంగాన్ని సవరిస్తూ దేశ ఐక్యత ను విచ్ఛిన్నం చేసే బిజెపి కుట్రని ప్రజలు గమనించాలని అన్నారు. భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ప్రజలకు ఎప్పటికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం భారతదేశ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లికించదగినదని అన్నారు. నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించడం విచారకరమని అన్నారు.ఈపోరాటంలో నాలుగువేల అమరవీరుల రక్త తర్పణం చేయడం జరిగిందన్నారు. దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దున్నేవాడిదే భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కిందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహోత్తరమైన పోరాటాన్ని అవమానపరిచి సాయుధ పోరాట యోధులకు రావలసిన పింఛన్లను ఎత్తివేసిన హీనమైన చరిత్ర ఉందని విమర్శించారు. సెప్టెంబర్ 17 పేరుతో బిజెపి అ వ ం ం వీ ం ం ల న ం స్మరించుకోవడం సిగ్గుచేటని దీని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యూరియా కొరత అత్యధికంగా ఉన్నదని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై కక్షగట్టి రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు.దీని మూలాన వ్యాపారస్తులు కూడా యూరియాను కృత్రిమ కొరతగా సృష్టించి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతుల వ్యవసాయానికి సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు,కేశవులు,సోమిడి శ్రీనయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ శాఖ కార్యదర్శులు దుబ్బ లక్ష్మ రెడ్డి, వంకేశ్వరం చక్రి,తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగమయ్య,అజయ్ శర్మ, ఏఐ వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్,జమిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి సన్నిధిలో కరీంనగర్ భజన మండలి భక్తి గానామృతం



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహారాష్ట్రలోని మహిమాన్వితమైన శ్రీ షిరిడి సాయి సన్నిధానంలో కరీంనగర్ జిల్లా నుండి వచ్చిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి సభ్యులు భక్తి గానాలతో స్వామివారిని, భక్తులందరినీ మంత్రముగ్ధులను చేశారు. చొప్పదండి ప్రాంతం నుండి వచ్చిన 300 మంది సాయి భక్తులు, మండలి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మరియు గౌరవ అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్ నేతృత్వంలో, షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు 950వ సత్సంగ భజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సెప్టెంబర్ మాసంలో షిరిడికి వెళ్లి భజన కార్యక్రమాలు నిర్వహించడం, భజన పురవీధుల్లో అన్నార్తులకు బియ్యం, గోధుమలు, బ్లాంకెట్లు పంపిణీ చేయడం, శ్రీ సాయినాథుని పల్లకి మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు.ఈ పవిత్ర కార్యక్రమంలో నలుమాచు చంద్రశేఖర్, రాణి, దగ్గుల మధుసూదన్, శ్రీరాముల రాము, మిట్టపల్లి అంజన్న, కవిత, నలుమాచు మనోహర్, రాధా, పల్లెల శ్రీనివాస్, దయాసాగర్, ఆర్ఎస్పి రెడ్డి, లక్ష్మణ్, పద్మా రెడ్డి, దండె లింగన్న, లావణ్య, కాస దేవరాజం, దూస రాము, పిట్టల లచ్చన్న, దూస లక్ష్మీ నరసయ్య, దూస రమేష్, జిల్లా కృష్ణమూర్తి, కరుణ, పిట్టల రఘు, విశ్వనాథుల శ్రీనివాస్, రామిడి శ్రీధర్, మమత, ఏవీఎం మధు, ఎల్లంకి అయోధ్య పద్మ, వెలిచాల పద్మ, పద్మిని తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

-హుస్నాబాద్ ఆర్డీఓ ఏ. రామూర్తి అభిప్రాయం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని హుస్నాబాద్ ఆర్డీఓ ఏ. రామూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మార్గదర్శకత్వం వహించే శక్తి ఉపాధ్యాయులకే ఉందని, ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బోలిశెట్టి శివయ్య, బంక చందు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, మండల విద్యాధికారి మనీలా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. వాసుదేవరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంపీపీఎస్ జిల్లల్లగడ్డలో పనిచేస్తున్న ఎస్ఏ బయోలాజీ ఉపాధ్యాయురాలు ఎ. శకుంతల రెడ్డి, ఎంపీపీఎస్ పోతారం ప్రధానోపాధ్యాయురాలు జి. అరుణ, ఎంపీపీఎస్ పొట్లపల్లి ఉపాధ్యాయులు జె. శివ ప్రసాద్, ఎంపీపీఎస్ హుస్నాబాద్ ఉపాధ్యాయురాలు జి. రాజమణి, ఎంపీపీఎస్ మహమ్మదాపూర్ ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్, ఎంపీపీఎస్ బంజేరుపల్లి ఉపాధ్యాయులు బి. ప్రభాకర్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందారు. విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా వారి సేవలకు గౌరవం కలిగించడమే కాక, ఇతరులకు ప్రేరణనిచ్చే విధంగా ఈ కార్యక్రమం కొనసాగిందని నిర్వాహకులు తెలిపారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. బిఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ,సెప్టెంబర్ 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా,కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కొలముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనుల కోసం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎమ్మెల్యే బాలు నాయక్ స్థల పరిశీలన చేశారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణ పనులు చేబడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణా రెడ్డి , డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



**హైదరాబాద్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికలు నేడు, హైదరాబాద్ కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులను నియమిస్తూ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పు సత్యనారాయణ తదితరులు నాంపల్లిలో మారం జగదీశ్వర్‌ను కలిసి ఎన్నికల అధికారుల నియామకానికి విజ్ఞప్తి చేయగా, ఆయన సానుకూలంగా స్పందించి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా టీఎన్జీవో హైదరాబాద్ సిటీ శాఖ అధ్యక్షులు కె. శ్రీకాంత్‌ను, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా మెట్టు నాగిరెడ్డి, చిలుక నరసింహారెడ్డిలను నియమించారు.ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ముందడుగు వేసిన టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, రాష్ట్ర కోశాధికారి ముత్యాల సత్యనారాయణ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు.

## శనిగరం ప్రాజెక్ట్ వద్ద మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫీల్డ్ విజిట్




**కరీంనగర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఆటోనమస్) జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థుల కోసం శనిగరం ప్రాజెక్ట్ వద్ద ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. విద్యార్థులు నీటి నాణ్యత విశ్లేషణ, ఆల్గీ సేకరణ, వృక్షావరణ పరిశీలన చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభించి, తరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంతాలను ప్రాక్టికల్‌గా అన్వయించుకోవడం ద్వారా శాస్త్రపరమైన అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్లు డా. నల్ల మనోజ్ కుమార్, డా. విద్య, పరీక్షల నియంత్రణ అధికారి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు పిహెచ్ విలువ, పారదర్శకత, కరిగిన ఆమ్లజని, కాఠిన్యం, ఖనిజాల శాతం వంటి అంశాలను పరిశీలించారు. చెరువులు, సరస్సుల నుంచి ఆల్గీ నమూనాలను సేకరించి మైక్రోస్కోప్ ద్వారా అధ్యయనం చేశారు. వాటి వైవిధ్యం, పర్యావరణ ప్రాముఖ్యత, ఆహార గొలుసులో పాత్రపై అవగాహన పొందారు.అధ్యాపకులు దేవేందర్, రావలి కృష్ణ, సుజాత అకంబరం, రేఖారాణి, ప్రియాంక, రమ్య, అతియా, మౌనిక విద్యార్థులకు సూచనలు అందించారు. ఫీల్డ్ విజిట్ ద్వారా శాస్త్రీయ దృక్పథం, పర్యావరణంపై బాధ్యత, పరిశోధన పట్ల ఆసక్తి పెరిగిందని అధ్యాపకులు తెలిపారు.

## ఉలిగయ్య మృతి పార్టీకి తీరని లోటు

**కౌతాళం (కర్నూలు)**
సిపిఎం పార్టీ నాయకులు ఉలిగయ మృతి, పార్టీకి తీరని లోటని సీనియర్ నాయకులు మల్లయ్య పేర్కొన్నారు. గురువారం సిపిఎం పార్టీ నాయకులు ఉలిగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు మల్లయ్య బదినిహాల్ గ్రామానికి చేరుకుని ఉలిగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మట్టి ఖర్చులకు సిపిఎం పార్టీ నుండి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి ఉలిగయ్య అని, పార్టీ పిలుపుమేరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.

# రెనే హాస్పిటల్‌లో గుండె శస్త్ర చికిత్స విజయవంతం



**కరీంనగర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్‌లో మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటకు చెందిన 15 ఏళ్ల అజయ్ కుమార్‌కు పుట్టుకతో గుండెలో రంధ్రం ఉండటంతో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్స చేశారు. కేవలం మూడు రోజుల్లోనే బాలుడు కోలుకోవడం కుటుంబాన్ని ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా హాస్పిటల్ అధినేత డా. బంగారు స్వామి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లోనూ అత్యాధునిక వైద్యం అందించాలన్న లక్ష్యంతో రెనే హాస్పిటల్ ముందుకు సాగుతోందన్నారు. అక్టోబర్ చివరి వారంలో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలు మార్పిడి చికిత్స ప్రారంభించనున్నట్లు డా. రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో డా. దినకర్ తాటిమట్ల, డా. రాజా విజయేందర్ రెడ్డి, డా. రవీంద్రా చారి, అరవింద్ బాబు, పవన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ క్రిప్టో స్కీమ్ కేసులో మాజీ కార్పొరేటర్ అరెస్ట్




**కరీంనగర్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ రూరల్ పోలీసులు నకిలీ క్రిప్టో కరెన్సీ స్కీమ్ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను శుక్రవారం అరెస్ట్ చేశారు. 'మెటా ఫండ్ క్రిప్టో' పేరిట మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి, ?1.20 కోట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తీగలగుట్టపల్లికి చెందిన నున్నావత్ భాస్కర్ ఫిర్యాదు మేరకు, సతీష్ 2024 జూన్‌లో ?15 లక్షలు తీసుకున్నాడు. అనంతరం మరో 17 మందిని స్కీమ్‌లో చేర్చి భారీగా డబ్బు వసూలు చేశాడు. హామీ ఇచ్చిన లాభాలు ఇవ్వకుండా, డబ్బు అడిగినప్పుడు బెదిరించినట్లు బాధితులు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో పోలీసులు సతీష్‌ను అరెస్ట్ చేసి, ఐపాడ్, రెండు ఫోన్లు, బ్యాంక్ వివరాలు స్వాధీనం చేసుకున్నారు. కోర్టుకు తరలించిన సతీష్ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, త్వరలోనే వారిని పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.కేసును వేగంగా చేధించిన పోలీస్ బృందాన్ని కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# రైతుల కోసం లారీ డ్రైవర్‌గా మారిన కానిస్టేబుల్ అలీమ్‌కు ఎస్పీ అభినందన




**కేసముద్రం, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూకోట్ ఆఫీసర్, కానిస్టేబుల్ అలీమ్ రైతుల కోసం లారీ డ్రైవర్‌గా మారిన సంఘటన స్థానికంగా ప్రశంసలు పొందుతోంది. యూరియా లోడ్‌తో వచ్చిన లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో, అలీమ్ తానే డ్రైవర్‌గా మారి లారీని కల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సకాలంలో చేర్చారు. ఈ సంఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్, అలీమ్‌ను కల్వల గ్రామంలో ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి సత్కరించారు. రైతుల కోసం సమయస్ఫూర్తితో స్పందించిన తీరును ప్రశంసించారు. కానిస్టేబుల్ అలీమ్ మాట్లాడుతూరైతులకు యూరియా అందించాలనే ఎస్పీ గారి తపన తనను కదిలించిందని, బాధ్యతగా భావించి అధికారుల అనుమతితో లారీ నడిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు, అధికారులు అలీమ్ సేవను గౌరవంగా గుర్తించారు.

# నిజాంపేట్ లో మెగాయూజ్డ్ కార్స్ ఎక్స్చేంజ్ మేలా

**శేరిలింగంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హర్ష టయోటా మెగా యుజ్డ్ కార్స్ ఎక్స్చేంజ్ మేళ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హర్ష టయోటా మేనేజర్ రాజశేఖర్ యు.ట్రస్ట్ జిఎం సేల్స్ మేనేజర్ కృష్ణారెడ్డి. మార్కెటింగ్ మేనేజర్ శ్రీకర్ పి పాల్గొన్నారు. ఆఫర్ 10000 సెప్టెంబర్ 12. 13 .14. అడిషనల్ ఆఫర్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలం రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని హర్ష టయోటా మేనేజర్ అండ్ సేల్స్ మేనేజర్స్ ఈ సందర్భంగా తెలిపారు.

# మహిళా శక్తికి వేదికగా టెక్ మహీంద్రా కార్యక్రమం


### సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్న మంత్రి వివేక్




**పెద్దపల్లి, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హైటెక్ సిటీ టెక్ మహీంద్రా కార్యాలయంలో జరిగిన సీఐఐ ఇండియన్ ఉమెన్ అప్లిఫ్ట్ – వాయిస్ ఫర్ చేంజ్ కార్యక్రమంలో కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి సీఐఐ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఇంద్రా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అనేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావాల్సిన అవసరం ఉందని సూచించారు. మహిళల్లో మల్టీ టాస్కింగ్ నైపుణ్యం, ధైర్యం, పట్టుదల ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఇంట్లోని ప్రతి మహిళకు అవకాశాలు కల్పించడం సమాజ బాధ్యతగా గుర్తుచేశారు. తన కుటుంబంలో ఉన్న మహిళలు కూడా విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. చిన్న మొత్తంతో వ్యాపారం ప్రారంభించి, దాన్ని ఒక సవాలుగా తీసుకుని ముందుకు సాగాలని యువతకు సూచించారు. జీవితంలో తీసుకునే తప్పు నిర్ణయాలు కూడా గొప్ప పాఠాలు నేర్పుతాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. మహిళల శక్తిని వేదికలపై మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో గుర్తించి, అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# విద్యా రంగాన్ని బలోపేతం చేయాలి: ఏఐఎస్ఎఫ్

### పెద్దపల్లి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లాలో శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను పునఃనిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలను కేటాయించాలని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ హర్షకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలన్నదే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఈ వినతిని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం సమర్పించగా, కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్ పాల్గొన్నారు.

# యాజమాన్యం మొండివైఖరి, కాలయాపనపై నిరసనగా స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన ఏఐటీయుసి




**రామగుండం, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సింగరేణి కార్మికుల సమస్యలపై యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన ధోరణి కొనసాగిస్తోందని ఆరోపిస్తూ, గుర్తింపు సంఘం ఏఐటియుసి స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం జరగాల్సిన సమావేశాన్ని నిరసనగా వదిలిపెట్టినట్లు సంఘ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.స్వంత ఇంటి పథకం, మెడికల్ బోర్డు, లాభాల్లో వాటా, ఇన్కమ్ టాక్స్ రికవరీ, ట్రాన్స్ఫర్ పాలసీ, ప్రమోషన్లు, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్, కాంట్రాక్టు వర్కర్స్ వేతనాలు, క్లరికల్ ఖాళీలు, suitable jobs వంటి అనేక అంశాలపై గతంలో ఒప్పుకున్నా, ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల కార్మికులు నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే, ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశాన్ని బహిష్కరించిన వారిలో మిరియాల రంగయ్య, కే. సారయ్య, వై.వి. రావు, కే. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, వంగ వెంకట్, మోటపలుకుల రమేష్ తదితరులు ఉన్నారు.

# 92.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా కొనసాగుతోందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. 4వ డివిజన్ జ్యోతి బసు నగర్, 53వ డివిజన్ సరస్వతి నగర్‌లో రూ.92.50 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. నాడు పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యలలో 80 శాతం పరిష్కరించామని, మిగిలిన పనులు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.ఇందిరమ్మ రెండు పడకల ఇండ్ల కాలనీలో ఎమ్మెల్యే నాయిని అధికారులతో కలిసి పర్యటించి, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న బస్తీలకు తక్షణ పరిష్కారం అందించేందుకు 45 లక్షల నిధులు మంజూరయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా ప్రారంభమవుతుందని తెలిపారు.ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరగలేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. గతంలో డబ్బులు వసూలు చేసిన దళారులపై చర్యలు తీసుకుంటామని, బాధితులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చార ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, జిల్లా ఆర్టీఏ మెంబర్ పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఎర్రం మహేందర్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బాబాయ్, స్థానిక నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్ బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తామని హామీ



**హుజురాబాద్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హుజురాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలు వరద నీటిలో చిక్కుకున్నాయి. శుక్రవారం ఉదయం నుండే గాంధీనగర్, బుడగ జంగాల కాలనీ, మామిండ్లవాడ, గ్యాస్ గోదాం ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మున్సిపల్ కమిషనర్, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. సమస్యలపై అధికారులతో చర్చించి, శాశ్వత పరిష్కారానికి బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. అదే సందర్భంగా సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు హైదరాబాద్ నార్సింగ్ ఓం కన్వెన్షన్‌లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రణవ్ ఆవిష్కరించారు. ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న యువకులు

### నవాబుపేటలో ప్రణిధి ఫౌండేషన్ సేవా కార్యక్రమం

**హుస్నాబాద్, సెప్టెంబర్ 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: హుస్నాబాద్ నియోజకవర్గంలోని నవాబుపేట గ్రామంలో ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. శుక్రవారం బోయినీ అజయ్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని సాయిరాధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి అత్యవసరంగా రక్తం అవసరమని తెలిసిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేశారు. బాధితుడికి ధైర్యం చెప్పి మానవత్వాన్ని చాటారు.ఈ సందర్భంగా ప్రణిధి ఫౌండేషన్ సభ్యుడు బోయినీ వంశీ కృష్ణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే పవిత్ర సేవగా పేర్కొన్నారు. ఇప్పటివరకు 150 మందికి రక్తదానం, ప్లేట్‌లెట్స్ అందించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి రక్తం అవసరమైతే ప్రణిధి ఫౌండేషన్ ముందుండి సహాయం చేస్తుందని తెలిపారు.



# సెప్టెంబర్ 15 నుంచి రుతుపవనాల తిరోగమనం



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
సెప్టెంబర్ 15వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి నైరుతీ రుతుపవనాలు తిరోగమనం చెందనున్నట్లు ఇవాళ భారతీయ వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీన కేరళలో నైరుతీ రుతుపవనాలు ఎంటర్ అవుతాయి.ఆ తర్వాత జూలై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి రుతుపవనాలు తగ్గుతూ అక్టోబర్ 15వ తేదీ నాటికి పూర్తిగా కనుమరుగు అవుతాయి. అయితే ఈ ఏడాది పశ్చిమ రాజస్థాన్ నుంచి రుతుపవనాలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచే తిరోగమనం చెందనున్నట్లు ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ఏడాది రుతుపవనాలు.. జూలై 8 కంటే 9 రోజులు ముందుగానే దేశం మొత్తం కమ్మేశాయి. 2020 తర్వాత తొలిసారి రుతుపవనాలు జూన్ 26వ తేదీ కన్నా ముందు కవర్ చేశాయి. ఈ ఏడాది మే 24వ తేదీన కేరళకు రుతుపవనాలు చేరుకున్నాయి. 2009 తర్వాత ఈసారి అనుకున్న తేదీ కన్నా ముందుగా ప్రవేశించాయి. ఆ ఏడాది మే 23వ తేదీన రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ ఏడాది వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సాధారణంగా 778.6 ఎంఎం వర్షం కురుస్తుంది. అయితే దాని కంటే ఏడు శాతం అధికంగా వర్షం పడింది. ఈసారి 106 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు మే నెలలో ఐఎండీ అంచనా వేసింది. 96 నుంచి 104 శాతం మధ్య వర్షం నమోదు అయితే, గత 50 ఏళ్ల నుంచి దాన్ని నార్మల్‌గా భావిస్తున్నారు.

# ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు..

మూడు చోట్ల పేలుడు పదార్థాలు ఉన్నాయంటూ మెయిల్.. పోలీసులు అలర్ట్



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దేశ రాజధాని ఢిల్లీ లో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపాయి. ఇటీవలే నగరంలోని పలు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు.ఢిల్లీ పోలీసు వర్గాల సమాచారం ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ హైకోర్టులో బాంబులు పెట్టినట్లు ఈమెయిల్ వచ్చింది. కోర్టు ప్రాంగణంలో మూడు బాంబులను అమర్చామని, మరికాసేపట్లో అవి పేలుతాయంటూ అందులో బెదిరించారు. మధ్యాహ్నం 2 గంటల్లోపు ఖాళీ చేయాలని సూచించారు. అయితే, పేలుడు పదార్థాలు ఎక్కడెక్కడ పెట్టారన్నది అందులో పేర్కొనలేదు. ఈ బెదిరింపు మెయిల్‌తో పోలీసులు అలర్ట్ అయ్యారు. వెంటనే బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అక్కడికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టులోని న్యాయమూర్తులు , న్యాయవాదులు, సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ బెదిరింపులతో కోర్టు కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# ప్రారంభమైన రష్యా బెలారస్‌ల సంయుక్త సైనిక విన్యాసాలు



**మాస్కో సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
నాటో సరిహద్దుల్లో శుక్రవారం రష్యా, బెలారస్‌లు సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది. జపాడ్ -2025 వ్యాయామంలో భాగంగా రష్యా మరియు బెలారస్‌లు సంయుక్తంగా ఆయుధాలను ప్రదర్శించనున్నాయి. ”కమాండర్లు మరియు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, ప్రాంతీయ మరియు సంకీర్ణ దళాల సమూహాల సహకార స్థాయి మరియు క్షేత్రస్థాయిలో శిక్షణను మెరుగుపరచడం ఈ సైనిక విన్యాస లక్ష్యాలు” అని టెలిగ్రామ్‌లో పేర్కొంది. పోలాండ్ సరిహద్దులో చేపడుతున్న సైనిక విన్యాసాలు ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టడం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ గురువారం తెలిపారు.


# ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి కలెక్టర్

-కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలి
-విద్యార్థులకు యుడైస్, అపార్ ఐడి క్రియేట్ నెంబర్ శాతం పెంచాలి




**వనపర్తి,సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జూనియర్ కళాశాలల పర్ఫామెన్స్ సహా పలు అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని ఆదేశించారు. కొన్ని ప్రభుత్వ ప్రైవేటు కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉందని మెరుగుపరచాలని గట్టిగా చెప్పారు. అదేవిధంగా అన్ని కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరగాలని సూచించారు. విద్యార్థుల గైర్హాజరు ఎక్కువ లేకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకుల ఫేషియల్ అటెండెన్స్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఇక గత ఏడాదికి ఏడాదికి జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పరిశీలించిన కలెక్టర్ మెరుగుపడాలని ఆదేశించారు. కొన్ని కళాశాలలో అడ్మిషన్లు తగ్గడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అన్ని కళాశాలల్లో చేరిన విద్యార్థులకు సంబంధించి యుడైస్ పోర్టల్ అప్డేట్ చేయడమే కాకుండా, వారందరికీ తప్పనిసరిగా అపార్ ఐడి క్రియేట్ చేయాలని ఆదేశించారు. రాబోయే మరికొన్ని రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అప్పటిలోపు విద్యార్థులకు యుడైస్, అపార్ ఐడి క్రియేట్ నెంబర్ మెరుగుపడాలని ఆదేశించారు. గతంలో పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనుల మాదిరిగానే విద్యార్థుల తల్లిదండ్రులచే కమిటీల ద్వారా తీర్మానం చేసి కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు పనులు ముమ్మరం చేయాలన్నారు. ఇందుకోసం కళాశాలల ప్రిన్సిపల్స్ కమిటీ తీర్మానాలు చేసి ఇంజనీరింగ్ అధికారులకు సమర్పిస్తే వెంటనే పనులు ప్రారంభించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆ దిశగా పనులు వేగవంతం చేసేందుకు ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఈడబ్ల్యుఐడీసీ డి ఈ వెంకటరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది చివర్లో భారత్‌కు ట్రంప్?



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు.2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూ ఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరుకానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.

# బెంగళూరులో అద్వాన్నంగా రోడ్లు.. గుంతలోకి ఒరిగిపోయిన బస్సు



**బెంగళూరు సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కర్ణాటక రాజధాని బెంగళూరులో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారీ గుంతలోకి స్కూల్ బస్సు ఒరిగిపోయింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆ బస్సుకు పెద్ద ప్రమాదం తప్పింది. బెంగళూరులోని చాలా రోడ్లు గుంతలమయంగా ఉన్నాయి. వాహనాల ప్రమాదాలకు నిలయంగా మారాయి. శుక్రవారం ఉదయం గుంతలతో నిండిన పాణత్తూరు-బలగెరె ప్రధాన మార్గంలో రెండు స్కూల్ బస్సులు ప్రయాణించాయి.కాగా, ఒక స్కూల్ బస్సును దాటి ముందుకు వెళ్లేందుకు మరో స్కూల్ బస్సు ప్రయత్నించింది. అయితే సుమారు 20 మంది విద్యార్థులున్న ఆ స్కూల్ బస్సు రోడ్డు పక్కగా బురదమయంగా ఉన్న గుంతలో కూరుకుపోయింది. సగానికిపైగా బస్సు ఒక పక్కకు ఒరిగిపోయింది. దీంతో అందులో ఉన్న విద్యార్థులు భయాందోళన చెందారు. మరోవైపు ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆ స్కూల్ బస్సు వద్దకు చేరుకున్నారు. విండోల వద్ద ఉన్న ఎమర్జెన్సీ డోర్లు తెరిచారు. ఆ బస్సులో ఉన్న స్కూల్ పిల్లలను సరక్షితంగా బయటకు తెచ్చారు. ఆ స్కూల్ బస్సు వెనుక ఉన్న కారు డ్యాష్ బోర్డు కెమెరాలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఈ సంఘటన నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని బెంగళూరులోని రోడ్ల దుస్థితిపై మండిపడ్డారు.

# నేపాల్‌లో దారుణ ఘటన

హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు
యూపికి చెందిన మహిళ మృతి




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
:పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్- యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్పు పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్ కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు- ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీద నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు- వైద్యులు ప్రకటించారు.

# నేడు మణిపూర్‌లో మోడీ పర్యటన




**ఇంఫాల్ సెప్టెంబర్ 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రెండేళ్లకుపైగా హింసాకాండతో రగులుతున్న మణిపూర్‌లో ఎట్టకేలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటించనున్నారు. శనివారం మణిపూర్‌కు రానున్న మోడీ ఇంఫాల్, చురాచంద్‌పూర్‌లో పునరావాస శిబిరాల్లో తలదాచుకుంటున్న నిరాశ్రయులను పరామర్శించనున్నారు. రూ.8,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించనున్నారని మణిపూర్ చీఫ్ సెక్రటరీ పునీత్ కుమార్ గోయెల్ శుక్రవారం తెలిపారు. చురాచంద్‌పూర్‌లోని పీస్ గ్రౌండ్ నుంచి రూ.7,300 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన చేస్తారని, రాష్ట్ర రాజధాని ఇంఫాల్ నుంచి రూ.1,200 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కూడా ప్రారంభిస్తారని తెలిపారు. మోడీ పర్యటన సందర్భంగా భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మణిపూర్‌లో నరమేధాన్ని, మహిళలపై అకృత్యాలను అడ్డుకునేందుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, ఇన్నేళ్ల పాటు మొఖం చాటేసిన మోడీ తీరును నిరసిస్తూ ‘గో బ్యాక్ మోడీ - ఓ కసాయి’ పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపనున్నట్లు ప్రముఖ మహిళా సంఘాలు ప్రకటించాయి.

# బిజినెస్

## ఎల్ఐసీకి కష్టకాలం..
### 70 శాతం వరకు కోల్పోయిన పెట్టుబడులు
**ఏడాదిలో 15 శాతం తగ్గిన షేర్ విలువ**

న్యూఢిల్లీ,
బీమా దిగ్గజం ఎల్ఐసీ కష్టకాలాన్ని ఎదుర్కొంటున్నది. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ షేర్లు 15 శాతం వరకు తగ్గగా, అలాగే సంస్థ పెట్టుబడులు పెట్టినదాంట్లో 70 శాతం సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. తాజాగా ట్రెండ్లీనే విడుదల చేసిన డాటాలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గతేడాది సెప్టెంబర్‌లో 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నదాంతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేరు 20 శాతం నష్టపోయింది. అలాగే ఈ ఏడాది మార్చిలో 52 వారాల కనిష్ఠ స్థాయి రూ.715.30కి పడిపోయిన విలువ ప్రస్తుతం ఈ భారీ నష్టాల నుంచి కోలుకున్నది. గడిచిన 200 రోజుల సరాసరి షేరు ధర రూ.865 స్థాయిలో ఉన్నది. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.2,25,451 కోట్ల ఆదాయంపై రూ.10,957 కోట్ల నికర లాభాన్ని గడించింది.కంపెనీ షేరు ధర రూ.850 నుంచి రూ.920 మధ్యలోనే స్వల్పకాలం పాటు కొనసాగనున్నదని, భవిష్యత్తులో రూ.1,000 మార్క్‌కు చేరుకునే అవకాశం ఉన్నదని దలాల్‌స్ట్రీట్ వర్గాలు అంచనావేస్తున్నాయి. గడిచిన ఏడాదికాలంలో కంపెనీ పెట్టుబడులు పెట్టిన 186 సంస్థల షేర్లు 70 శాతం వరకు నష్టపోయాయి. వీటిలో 150 సూచీలు రెండంకెల స్థాయిలో పతనాన్ని మూటగట్టుకున్నాయి. వీటిలో వీఎల్ ఈ-గవర్నెన్స్ అండ్ ఐటీ సొల్యూషన్స్, ఫ్లెక్సిటఫ్ వెంచర్స్ ఇంటర్నేషనల్, ఈజీ ట్రిప్ ప్లానర్స్, జైప్రకాశ్ అసోసియేట్, వాక్రెంజ్, సిమెన్స్, జై కార్ప్ షేర్లు 50 శాతానికి పైగా నష్టపోయాయి. 13 షేర్లు 40 శాతం నుంచి 50 శాతం వరకు పతనం చెందాయి. వీటిలో పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, అదానీ గ్రీన్ ఎనర్జీ, ఇండస్‌ఇండ్ బ్యాంకులు ఉన్నాయి.

### భారీగా పెరిగిన బంగారం ధరలు..
## హైదరాబాద్‌లో తులం ఎంతంటే..?



హైదరాబాద్
బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు పసిడి ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అమాంతం పెరిగిన ధరలతో పసిడి ప్రియులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రికార్డు స్థాయిలో ధరలు పెరిగిపోవడంతో ఇవేం ధరలు బాబోయ్ అని అంటున్నారు. హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు భారీగా పెరిగిపోయాయి.హైదరాబాద్ నగరంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,02,000 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,11,280గా ఉంది. నిన్నటి ధరలతో పోల్చితే 22 క్యారెట్ల గోల్డ్ రూ. 700 ఎగబాకగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 771 ఎగబాకింది. దీంతో గోల్డ్ లవర్స్ ఆగమైపోతున్నారు. ఈ స్థాయిలో ధరలు పెరిగితే బంగారం కొనేదెలా అని ప్రశ్నించుకుంటున్నారు.ఇక ఈ ఏడాది ఆరంభంతో ఈ ధరలను పోల్చితే.. నేటికి 42 శాతం రెట్టింపు అయ్యాయి గోల్డ్ రేట్స్. జనవరి నెలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,500 ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 78 వేలు ఉండే. కానీ ఇప్పుడు ఆ ధరలు 42 శాతం జంప్ కావడంతో బంగారం ప్రియులు లబోదిబోమంటున్నారు.

## నాలుగున్నర ఎకరాలకు రూ.3,472 కోట్లు
**ముంబయిలో భూమి కొనుగోలు చేసిన ఆర్‌బిఐ**




ముంబయి
రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఇటీవల దక్షిణ ముంబయిలోని నారీమన్ పాయింట్ ప్రాంతంలో వేల కోట్ల రూపాయలు చెల్లించి 4.61 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించి దీన్ని స్వాధీనం చేసుకోవడం విశేషం. ఈ ప్రాంతం మంత్రాలయ, బాంబే హైకోర్టు, కొన్ని కార్పొరేట్ హెడ్‌క్వార్టర్లకు సమీపంలో ఉండటంతో ఇక్కడ డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ భూమిని తొలుత వేలం వేయాలని ముంబయి మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ తొలుత భావించింది. పలు పరిణామాలతో ఈ టెండర్ రద్దుకావడంతో ఆ స్థలాన్ని ఆర్‌బిఐ దక్కించుకుంది. తమ ప్రధాన కార్యాలయం విస్తరణకు ఈ స్థలాన్ని ఉపయోగించుకోవాలని భావించింది. దీనికి సంబంధించి సెప్టెంబర్ 5న రిజిస్ట్రేషన్ కాగా.. ఇందుకోసం రూ.208 కోట్ల స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు సమాచారం. ముంబయిలో ఇదే అత్యంత ఖరీదైన భూమి ఒప్పంద విక్రయమని తెలుస్తోంది.

### ఆసియా కప్ ప్రమోషన్‌లో
## పాకిస్థాన్ లోగో మాయం..
**పంజాబ్ కింగ్స్ ఎందుకిలా చేసిందంటే..!**

ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఇంకా రెండు రోజులే ఉంది. సెప్టెంబర్ 14న దాయాది జట్లు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఇరుజట్ల మధ్య జరుగుతున్న తొలి మ్యాచ్ ఇది. అయితే.. పాక్‌తో మ్యాచ్‌కు బీసీసీఐ పచ్చజెండా ఊపడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్లు చేస్తున్నవారు కొందరైతే.. పాక్ పేరు లేకుండా పోస్టులు పెడుతున్నారు మరికొందరు. ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ సైతం అలాంటి పోస్ట్‌తోనే ప్రస్తుతం వార్తల్లో నిలిచింది.ఆతిథ్య యూఏఈ పై భారీ విజయంతో ఆసియా కప్‌ను ఆరంభించింది భారత జట్టు. గ్రూప్ దశలో సూర్యకుమార్ యాదవ్ సేన ఆడబోయే తదుపరి మ్యాచ్ పాకిస్థాన్‌తోనే. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగబోయే ఈ గేమ్‌పైనే అభిమానులందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో భారత్,




పాక్ మ్యాచ్ ప్రచారాన్ని పంజాబ్ కింగ్స్ జట్టు వినూత్నంగా చేస్తోంది. పాక్ జట్టు పేరు, ఆ టీమ్ లోగో ముద్రించకుండానే టీమిండియ రెండో మ్యాచ్ అంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది పంజాబ్ యాజమాన్యం.'ఆసియా కప్‌లో ఢిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టుకు రెండో మ్యాచ్. లెట్స్ గో' అంటూ టీమిండియా విజయాన్ని కాంక్షించింది పంజాబ్. అయితే.. ఆ పోస్ట్‌లో భారత్ వర్సెస్ పాక్ అని ఉండాలి. కానీ, ప్రత్యర్థి పేరు, లోగో స్థానాన్ని ఖాళీగా ఉంచి పాక్‌పై తమ అయిష్టతను వ్యక్తం చేసింది ఐపీఎల్ రన్నరప్. పంజాబ్‌కు చెందిన ఆటగాళ్లు పాక్‌తో క్రికెట్ వద్దే వద్దని అంటున్నారు.జలంధర్ వాస్తవ్యుడైన హర్భజన్ సింగ్ దాయాదితో క్రికెట్, వ్యాపారం అన్ని ఆపేయాలని డిమాండ్ చేశాడు. 'భారత్ పాకిస్థాన్ మ్యాచ్ ఎల్లప్పుడూ అభిమానులను ఆకర్షిస్తూనే ఉంటుంది. కానీ, ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిణామాలు మారిపోయాయి. దేశంలోని ప్రతి ఒక్కరూ ఇకపై పాక్‌తో క్రికెట్, వ్యాపారం ఏవీ వద్దనుకుంటున్నారు' అని భజ్జీ మీడియాతో వెల్లడించాడు.

## పాక్ శుభారంభం.. ఒమన్‌పై ఘన విజయం

దుబాయ్
ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ టోర్నీలో పాకిస్థాన్ శుభారంభం చేసింది. శుక్రవారం జరిగిన గ్రూపు-ఏ లీగ్ మ్యాచ్‌లో పాక్ 93 పరుగుల తేడాతో పసికూన ఒమన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా..బ్యాటింగ్ వైపు మొగ్గుచూపాడు. యువ బ్యాటర్ మహమ్మద్ హరిస్(43 బంతుల్లో 66, 7ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీతో పాక్ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 160/7 స్కోరు చేసింది. షా ఫైజల్(3/34), అమీర్ కలీమ్(3/31) మూడేసి వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఒమన్ 16.4 ఓవర్లలో 67 పరుగులకు కుప్పకూలింది.

**హారిస్ ఒక్కడే:**
మొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ సయిమ్ ఆయూబ్(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఫైజల్ బౌలింగ్‌లో వికెట్ల ముందు



అడ్డంగా దొరికిపోయిన ఆయూబ్..డీఆర్‌ఎస్‌కు వెళ్లినా లాభం లేకపోయింది. దీంతో నాలుగు పరుగులకే పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ ఫర్హాన్(29) రెండు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కలీమ్ క్యాచ్ విడిచిపెట్టడంతో బతికిపోయాడు. ఫర్హాన్, హరిస్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. బౌండరీల రాక మందగించగా, హరిస్ 14 పరుగుల వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అయితే ఆమిర్ వేసిన ఆరో ఓవర్‌లో ఫర్హాన్ ఫోర్‌కు తోడు హరిస్ ఫోర్, సిక్స్‌తో 16 పరుగులు వచ్చి చేరడంతో పవర్‌ప్లే ముగిసే సరికి పాక్ 47/1 స్కోరు చేసింది. ఫర్హాన్‌ను అండగా చేసుకుంటూ హరిస్ బ్యాటు ఝులిపించే ప్రయత్నం చేశాడు. పసలేని ఒమన్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఓ భారీ సిక్సర్‌తో 32 బంతుల్లో హరిస్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇన్నింగ్స్ గాడిలో పడిందనుకున్న తరుణంలో ఫర్హాన్..కలీమ్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇదే అదనుగా బౌలింగ్ మార్పుగా వచ్చిన కలీమ్ 13వ ఓవర్‌లో వరుస బంతుల్లో హరిస్‌తో పాటు కెప్టెన్ సల్మాన్ ఆగా(0)ను ఔట్ చేసి ఒమన్ శిబిరంలో ఆనందం నింపాడు. ఆ తర్వాత హసన్ నవాజ్(9), అష్రఫ్(8) విఫలం కాగా, జమాన్(23 నాటౌట్), నవాజ్(19) అంతోఇంతో బ్యాటు ఝులిపించడంతో పాక్‌కు గౌరవప్రదమైన స్కోరు దక్కింది.

# స్పోర్ట్స్

## సెమీఫైనల్లో సాత్విక్ -చిరాగ్..
**తొలి వరల్డ్ టూర్ టైటిల్ దక్కేనా..!**



ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యంతో మెరిసిన సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జోడీ మరో టైటిల్ వేటకు చేరువైంది. ప్రతిష్ఠాత్మక హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో ఈ స్టార్ జంట సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం హెూరాహెూరీగా జరిగిన మూడు సెట్ల పోరులో జునైదీ అరిఫ్ -రాయ్ కింగ్ యాప్ (మలేషియా)లను చిత్తు చేసింది. దాంతో.. వరుసగా రెండో టోర్నమెంటల్‌లో సెమీస్ బెర్తు కైవసం చేసుకుందీ భారత స్టార్ ద్వయం.హాకాంగ్ ఓపెన్‌లో సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్ శెట్టి జోడీ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. 42వ ర్యాంక్ జోడీని మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్ చేరిన ఈ ద్వయం అదే దూకుడు చూపించింది. బలమైన ఆటాకింగ్‌తో భారత జంటకు చెక్ పెట్టాలని భావించిన జునైదీ అరిఫ్ - రాయ్ కింగ్ యాప్‌లకు చుక్కలు చూపించింది. ప్రత్యర్థి ఎత్తుల్ని చిత్తు చేస్తూ తొలి సెట్‌ను సాత్విక్ -సాయిరాజ్ 21-14తో కైవసం చేసుకున్నారు.అయితే.. రెండో సెట్‌లో అటాకింగ్ గేమ్‌తో మలేషియా షట్లర్లు 22-20తో పైచేయి సాధించారు. దాంతో.. మూడో సెట్ ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. నిర్ణయాత్మకమైన ఈ సెట్‌లో సాత్విక్ -చిరాగ్ జోడీ టాప్ గేర్‌లో ఆడింది. తమదైన శైలిలో దూకుడు కనబరిచి జునైదీ - రాయ్ కింగ్ జంట సెమీస్ ఆశలపై నీళ్లు చల్లింది. ఈ ఏడాది తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ వేటలో ఉన్న ఈ జోడీ శనివారం లిన్ బింగ్ వీ - చెన్ చెంగ్ కౌన్ (చైనీస్ తైపీ)తో తలపడనుంది.